# అవినీతి అధికారి సస్పెండ్

**టీ మీడియా ,ఆగస్టు 5 ,పాలేరు ప్రతినిధి**

:తిరుమలాయపాలెంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్. భాస్కరరావు, ఏ. ఎల్.ఎం.యు. జగత్ జీవన్ లు అవినీతికి పాల్పడడంతో సస్పెండ్ చేస్తూ టీజీఎన్పీడీసీఎల్ యాజమాన్యం తెలిపింది. చింతల్ తండా రైతులు కొత్త వ్యవసాయ సర్వీసుకు దరఖాస్తు చేసుకోగా, మంజూరు చేసే విషయంలో లక్ష రూపాయలు డిమాండ్ చేసి రూపాయలు 90,000 తీసుకున్నట్లు విజిలెన్స్ ఎంక్వయిరీ లో వెల్లడైందని పేర్కొన్నారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించే విషయంలో ఎటువంటి అవినీతి ఆరోపణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా టీజీ ఎన్పీడీసీఎల్ యాజమాన్యం తెలిపింది. అర్. భాస్కర్ రావు, యు. జగత్ జీవన్ పై డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీ చేపడుతున్నామని స్పష్టం చేసింది. ఎవరైనా అవినీతికి పాల్పడితే తెలియజేయాలని ఈ సందర్భంగా యాజమాన్యం కోరింది. ఫోన్ నెంబర్ 9281033233 లో సంప్రదించాలని తెలిపింది.

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 9
సంచిక : 15
పేజీలు : 4

బుధవారం, ఆగస్టు 06, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# ఆస్పత్రిలో నకిలీ దందా..

## సీఎంఆర్ఎఫ్ నిధులకు గండి


**-ఏజెంట్ల ద్వారా అక్రమాలు**

**-చేయని వైద్యానికి బిల్లులు**

**-2024 లో10 ఫిర్యాదులు**



**టి మీడియా, ఆగస్టు 5, ఖమ్మం బ్యూరో : పేదలకు ఏదైనా జబ్బు చేస్తే ప్రభుత్వ ఆసుపత్రులే దిక్కుగా మారాయి. ఈ కారణంగా పేదలకు మెరుగైన వైద్య సేవలందక ఎందరో ప్రాణాలు కోల్పోతున్నారు. సరైన వైద్యం కోసం పేదలెందరో అప్పులు చేసి ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. బిల్లుల భారంతో విలవిలలాడుతున్న బాధిత కుటుంబాలను ఆదుకోవటానికి రాష్ట్ర ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సాయం అందజేస్తోంది. దీనికి తెల్ల రేషన్‌కార్డు కలిగిన వ్యక్తులు అర్హులు. అయితే సీఎంఆర్?ఎఫ్?కు దరఖాస్తు చేసేందుకు పలు ఆసుపత్రుల నిర్వాహకులు డబ్బులు దుండుకుని నకిలీ బిల్లులు అంటగడుతున్నారు.**



2024 ఫైల్ ఫోటో



**ఏజెంట్లతో అక్రమాలు! :** భద్రాద్రి జిల్లాలో 435 ప్రైవేటు ఆసుపత్రులకు 101, ఖమ్మం జిల్లాలో 550 ప్రైవేట్ దవాఖానాలకు 230 హాస్పిటళ్లలో చికిత్స పొందిన రోగులు మాత్రమే బిల్లులతో సీఎంఆర్?ఎఫ్?కు దరఖాస్తు చేసుకోవాలి. సాధారణంగా శస్త్రచికిత్స అవసరమయ్యే రోగాన్ని నయం చేయటానికి ముందుస్తుగా ఆసుపత్రి వివరాలతో ఆర్జీ పెట్టుకుంటే ఎల్?ఓసీ (లెటర్ ఆఫ్ క్లియరెన్స్), చికిత్స పొందిన తరువాత బిల్లులతో దరఖాస్తు చేస్తే చెక్కులు ఇస్తారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో పడకలు, స్థాయిని బట్టి సీఎంఆర్?ఎఫ్?కు అనుమతులు ఉంటాయి. కొన్నింటి నిర్వాహకులు ఏజెంట్ల ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. సులువుగా డబ్బులు వస్తున్నాయనే ఆశతో లేని రోగాలకు, చేయని వైద్యానికి అక్రమార్కులు బిల్లులు తీసుకొని ప్రభుత్వానికి ఆర్జీ పెట్టుకుంటున్నారు. చెక్కులు వచ్చాక తలాకొంత పంచుకున్నట్లు తెలుస్తోంది.

**కలెక్టర్ దృష్టికి**

ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సతీసుకున్నట్లు 168 మంది ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్?ఎఫ్)కి దరఖాస్తు చేసుకున్నారు. ఒకే ఆసుపత్రి నుంచి ఎక్కువ మందికి పెద్ద మొత్తంలో వైద్యమందించినట్లు బిల్లులు రావటంపై ఉన్నతాధికారులు అనుమానించి కలెక్టర్ అనుదీప్ దృష్టికి తీసుకెళ్లారు. నకిలీ బిల్లులు ఇచ్చినట్లు డీఎంహెచ్?ఓ కళావతిబాయి ఈ నెల 1న గుర్తించి ఆసుపత్రిని సీజ్ చేశారు.



నకిలీ బిల్లు ల తయారీ దారులు-ఫైల్

**జూలై లో నలుగురి అరెస్టు**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కుల గోల్‌మాల్ వ్యవహారంలో జూలై 16 న నలుగురి అరెస్టు జూబ్లీహిల్స్ పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. మెట్టుగూడకు చెందిన జోగుల రమేశ్, వనస్థలిపురానికి చెందిన వెంకటేశ్, ఖమ్మంకు చెందిన వంశీ, పెద్దపల్లికి చెందిన ఓంకార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎవరూ సంప్రదించని 19 చెక్కులకు సంబంధించిన సొమ్మును వీరు ఫోర్జరీ పత్రాలతో వ్యక్తిగత ఖాతాలకు మళ్లించుకున్నారు. వీరిలో ఒకరు గతంలో ఓ మంత్రి కార్యాలయంలో పనిచేసినట్లు న ్ వ హా చ ా ం ్ ం .

**హాస్పిటల్స్ పై ఫిర్యాదులు (ఆగస్టు 27,2024)**

సిఐడికి అందిన ఫిర్యాదు ప్రకారం

మిగతా 3లో

# ఇన్స్పిరేషన్ జిల్లాగా మారాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**టీ మీడియా ,ఆగస్టు 5 ,పాల్వంచ:**

జిల్లా ఆస్పిరేషన్ జిల్లాగా కాకుండా దేశానికే ఆదర్శంగా నిలిచే ఇన్స్పిరేషన్ జిల్లాగా రూపాంతరం చెందాలనే లక్ష్యంతో ప్రతి శాఖ సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ బాటిల్ సూచించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ సమ్మాన్ సమారోహ్ జిల్లా స్థాయి అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా ప్లానింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రణాళిక అధికారి (సిపిఓ) సంజీవరావు అధ్యక్షత వహించగా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సిపిఓ సంజీవరావు మాట్లాడుతూ ఆకాంక్షిత జిల్లాల అభివృద్ధి లో భాగంగా జిల్లాలో వివిధ శాఖలు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు విశేష కృషి చేస్తున్న కలెక్టర్ ను అధికారులు సన్మానించారు అనంతరం, కలెక్టర్ మాట్లాడుతూ..ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్‌గా గుర్తింపు పొందిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రస్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ సంయుక్తంగా వెనుకబడిన జిల్లాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చేపట్టిన ఆస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ ద్వారా జిల్లాలో అనేక రంగాల్లో విస్తృతంగా అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని, ప్రతి ఉద్యోగి సమర్థంగా పనిచేయడంతోనే జిల్లా ఈ స్థాయికి చేరుకుందని కలెక్టర్ తెలిపారు. వైద్య, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో జిల్లాలో అవసరమైన శిక్షణా తరగతులు నిర్వహించి ఆహారపు అలవాట్లను మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలన్నారు.రేగళ్ల అంగన్వాడీ కేంద్రంలో గతంలో చీకటి, ఉక్క పోత వల్ల పిల్లలు రావడం తగ్గిపోయిందని, ఇప్పుడు విద్యుత్, ఫ్యాన్ వంటివి ఏర్పాటు చేయడం వల్ల పిల్లల హాజరు పెరిగిందని వివరించారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి అంగన్వాడీ కేంద్రం , పాఠశాలలో విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు ఉన్నటువంటి సమస్యలు మరియు వాటి పరిష్కారాలను నివేదికల సమర్పించడం ద్వారా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని అన్నారు. దీని ద్వారా విద్యారంగంలో అత్యుత్తమ ఫలితాలను సాధించవచ్చు అని కలెక్టర్ తెలిపారు.జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రతి శాఖలో ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందితో సమన్వయంగా



మిగతా 4లో



# సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా ,ఆగస్టు 5 ,పాలేరు ప్రతినిధి**

:ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా నిరంతరం అందుబాటులో ఉండేలాగా వైద్యులు, సిబ్బంది బాధ్యతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రకృతి వైద్యశాల, సామాజిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి సేవలు, ఐపీ సేవలు, మెడికల్ ఫార్మసి, ఎమర్జెన్సీ ఓ.టి, క్యాజువాల్టీ, ఇన్ పేషంట్, పురుషుల వార్డు, ప్రసవ గది, ఇసిజి రూమ్, ల్యాబ్ శాంపిల్ గది, ఫీవర్ రిజిస్టర్ పరిశీలించారు. పేషంట్ల వార్డుల కిటికీలకు పరదాలు పెట్టాలన్నారు. వైద్యాధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని అన్నారు.ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి నేరుగా గర్భిణీ మహిళలు, పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యాధికారులు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. రోజుకు ఎన్ని ఓ.పి. లను చూస్తున్నది, గర్భిణిలకు ప్రత్యేక సేవలు, సాధారణ కాన్పులకు ఏలాంటి చర్యలు

మిగతా 3లో



## ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థి అంజలిని అభినందించిన కలెక్టర్

**టీ మీడియా ,ఆగష్టు 5, కొత్తగూడెం**

పీఎంశ్రీ బాబు క్యాంప్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం 10వ తరగతిలో 537 మార్కులతో ఉత్తీర్ణత పొందిన వట్టికొండ వేదశ్రీ నాగ అంజలి ట్రిపుల్ ఐటి బాసర సాంకేతిక కళాశాలలో సీటు సాధించడం పట్ల కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థి అంజని అభినందించారు. అంజలి తల్లి, దండ్రులు ఆటో డ్రైవర్ వట్టికొండ మురళీ, ఐకెపి గ్రామ దీపికగా చేస్తున్న కవితలను బొకే శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుని వెళుతున్న నీలాంటి విద్యార్థులు పట్టణ ప్రాంతాల విద్యార్థులతో పోటీ పడి చదవాలన్నారు. భయ భ్రాంతులకు గురికాకుండా ఒక లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ప్రత్యేకంగా పీఎంశ్రీ బాబు క్యాంప్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.నీరజను, ఉపాధ్యాయులను అభినందించారు. ఈసందర్భంగా కలెక్టర్ అంజలికి బహుమతిగా డైరీ, పెన్ను, పర్సులను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు షేక్ దస్తగిరి, ఎ.చందర్ రావు, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ వి మోసపూరిత వాగ్దానాలు

### -డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రం

**టీ మీడియా ,ఆగష్టు 5, కొణిజర్ల :**

భారతీయ కిసాన్ మజ్దూర్ పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పిట్టల రాంబాబు కొణిజర్ల మండల కేంద్రంలో ఉన్న డిప్యూటీ తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పిట్టల రాంబాబు మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ వి మోసపూరిత వాగ్దానాలు అని తెలిపారు.ఇప్పుడు వాగ్దానాలను పక్కనపెట్టి వ్యవసాయ కార్మికుల సమస్యలను గాలికి వదిలేసారని విమర్శించారు. భూమిలేని వ్యవసాయ కార్మిక మహిళలకు 12,000 ఆత్మీయ భరోసా పథకం కింద అందిస్తామని హామీ ఇచ్చారు , కానీ జాతీయ ఉపాధి హామీ పథకం లో ఉన్న మహిళలకే ఇది వర్తిస్తుందని మెలిక పెట్టారని , ఈ నిబంధనను తొలగించి వెంటనే ఆత్మీయ భరోసా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన వ్యవసాయ కార్మికులు కూడా పెన్షన్ అందించాలని కోరారు . పెన్షన్ అందుకుంటున్న లబ్ధిదారులకు హామీ ఇచ్చిన విధంగా పెన్షన్లు పెంచాలని కోరారు. సహజంగా అసహజంగా మరణానికి గురి అయ్యే వ్యవసాయ కార్మికులకు కూడా బీమా పథకాన్ని అమలు చేయాలని అన్నారు . పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో సిపిఐ కొణిజర్ల మండల కార్యదర్శి గడల భాస్కర్ రావు, మండల కమిటీ సభ్యులు యాస వెంకటేశ్వరరావు, గడల శ్రీనివాసరావు , వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చింతల మల్లయ్య ,పెనుగొండ వెంకటి ,అడపా వెంకయ్య, లక్ష్మయ్య ,కె ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చెరిగిపోని చరిత్ర బోడేపూడి

### -పోతినేని సుదర్శన్ రావు

**టీ మీడియా, ఆగస్టు 5 ,మధిర:**

బోడేపూడి వెంకటేశ్వర రావు వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి, మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన స్థానిక వీఎస్ ఫంక్షన్ హాల్ నందు భారతదేశ వ్యవసాయ రంగం నేడు ఎదుర్కొంటున్న సవాళ్లు అనే అంశంపై సెమినార్ నిర్వహించడం జరిగింది .అమరజీవి బోడేపూడి వెంకటేశ్వరరావు జీవితం ఓ తెరిచిన పుస్తకం. బోడిపూడి వెంకటేశ్వరరావు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వం నుండి మధిర శాసనసభ సభ్యుడిగా నిత్యం రైతాంగ సమస్యలపై స్పందించినటువంటి ప్రజాప్రతినిధి. శాసనసభ్యులు అంటే హైదరాబాదులో నివాసం ఉండటం కాదు రైతాంగం కోసం సాగర్ జలాల సాధన కోసం కాల్వకట్టలపై తిరిగిన చరిత్ర కామ్రేడ్ బోడెపూడి వెంకటేశ్వరరావు . ప్రజలకు మంచినీటి అందించడంలో రాజకీయాలకి అతీతంగా ఇల్లు ఇళ్ల స్థలాలు ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిస్వార్థంగా పనిచేసిన మచ్చలేని మహా మనిషి. రైతాంగానికి పేద ప్రజలకు అండగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు చేసే ప్రతి పోరాటంలో కామ్రేడ్ బోడపూడి వెంకటేశ్వరరావు గారు స్ఫూర్తి ఇస్తున్నారు. వ్యవసాయ రంగం నుండి రైతుని క్రమంగా దూరం చేసే విధానాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. మొదట విత్తనాల నుండి రైతుని దూరం చేశారు. పండించే పంటల గిట్టుబాటు ధర నుండి రైతు దూరం చేశారు. ఎరువులు పురుగు మందుల సబ్సిడీల నుండి రైతులను దూరం చేస్తుంది. ఇలా క్రమంగా రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టే క్రమమేనూతన ఆర్థిక విధానాలు అమలు వల్ల దేశంలో రెండు లక్షల 50 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు2014 సంవత్సరం నుండి నేటి వరకు జరిగిన రైతుల ఆత్మహత్యలు సగటున ప్రతి అరగంటకు ఒక రైతు చొప్పున ఆత్మహత్య చేసుకుంటూ చనిపోతున్నారు. కారణం ఒకటే వ్యవసాయ రంగంలో వచ్చిన నష్టం ఆర్థిక పరిస్థితులు దిగజారిపోయి వ్యవసాయంతో ఉన్న సంబంధాన్ని తెంచుకోలేక అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ సెమినార్ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మందా సైదులు జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు పాపినేని రామ నరసయ్య పడకంటి మురళి ఎర్రుపాలెం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ తేలప్రోలు రాధాకృష్ణ పట్టణ ప్రముఖులు పార్టీ కార్యకర్తలు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.






## మహిళా మండలి అధ్యక్షురాలుపై చర్యలు

### -సంస్థకు ఎన్నికలు నిర్వహించాలి : సభ్యురాలు నాగరాణి, ఉమ

**టీ మీడియా ,ఆగస్టు 5 ,ఖమ్మం:**ఎగ్జిక్యూటివ్ కమిటీకి సంబంధం లేని వ్యక్తిని సంస్థ ట్రెజరర్‌గా నియమించి ఖాతాను ఓపెన్ చేసి ఐదేళ్లుగా మోసం చేస్తున్న ది గాడ్ థెరిస్సా మహిళా మండలి అధ్యక్షురాలు ఖతీజాబేగంపై చర్యలు తీసుకోవాలని మహిళా మండలి సభ్యురాలు నాగరాణి, ఉమ డిమాండ్ చేశారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ సంస్థలో జరుగుతున్న మోసాలపై తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీకి, జిల్లాలోని డిఏపిసియుకు, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దీనిపై ఖమ్మం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని, ఈ కేసును ఇల్లందు సిఐకి బదిలీ చేశారని తెలిపారు. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో ఇప్పుడు సంస్థకు ఎన్నికలు నిర్వహిస్తామంటూ కార్యవర్గ సభ్యులకు తెలియకుండా ప్రెసిడెంట్ ఏకపక్ష నిర్ణయంతో ఎన్నికల నోటీసులను జారీ చేశారని పేర్కొన్నారు. సంస్థలో జరుగుతున్న అన్యాయాలు, ఆర్థిక లావాదేవీలకు మణుగూరు ప్రాజెక్టు మేనేజర్ సాగర్ రెడ్డి, ఖమ్మం డిపిఎం సత్యకుమార్ అండదండలున్నట్లు ఆరోపించారు. ఫోర్జరీ సంతకం చేశానని తప్పును అంగీకరించి లెటర్ రాసి ఇచ్చి ఖతీజాబేగం ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హురాలని తెలిపారు. వెంటనే ఆమెపైనా, ఆమెకు సహకరించిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో సంస్థ సభ్యులు పద్మ, రాణి, రమ, లక్ష్మీ , సంజన తదితరులు పాల్గొన్నారు.

## 7న జాతరలో కొబ్బరి కాయల అమ్మకాని వేలం

**టీ మీడియా, ఆగస్టు 05,సింగరేణి(కారేపల్లి) :** దసరా సందర్భంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి అలయ ప్రాంగణంలో నిర్వహించే జాతరలో కొబ్బరికాయల అమ్మకానికి వేలం పాటను ఈనెల 7న నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు 11రోజులు పాటు జరిగే జాతరలో కొబ్బరి కాయలు, పూజసామాగ్రీ అమ్మకాలకు గత నెల 17, 28 తేదిలలో వేలం పాటలు నిర్వహించగా పాటదారులు ముందుకు రాలేదు. దీంతో కొబ్బరికాయల వేలం వాయిదా పడిరది. దీనికి సంబంధించి ఈనెల 7వ తేదిన వేలం పాట నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.





## పాలస్తీనా పసికందులపై ఇజ్రాయిల్ దాష్టికం

**టీ మీడియా, ఆగస్టు 05, సింగరేణి (కారేపల్లి) :** పాలస్తీనాపై ఇజ్రాయిల్ రాకెట్ దాడులతో పసికందులు,మహిళలు బలవుతున్నారని ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి విమర్శించారు. పాలస్తీనాపై అమెరికా ప్రోత్సహంతో ఇజ్రాయిల్ దాడులను నిరసిస్తూ పాలస్తీనాకు సంఘీభావంగా ఐద్వా ప్రచారకార్యక్రమాన్ని చేపట్టింది. దీనిలో భాగంగా కారేపల్లిలో మంగళవారం ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా కొండబోయిన ఉమావతి మాట్లాడుతూ పాఠశాలలో ఆసుపత్రులు జన సందోహాల పై యుద్ధ విమానాలు రాకెట్ దాడులు బాంబులు వర్షం కురిపిస్తూ ఇజ్రాయిల్ మారణ హోమం సృష్టిస్తుందన్నారు. యుద్ధంలో ప్రజలు మృతి చెందటం, తినడానికి తిండి దొరకక ఆకలి చావులు పెరిగిపోతున్నాయన్నారు. ఇజ్రాయిల్ అమానుష్య చర్యలు ఖండిస్తూ పాలస్తీనా సంఘీభావంగా ఈనెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఖమ్మంలో నిరసన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనిని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాళ్లు పచ్చిపాల గురులక్ష్మి, జూపల్లి లక్ష్మి, శ్యామల, రమ్య ,మౌనిక ఇతరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి...

### -జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామారావు

**టీ మీడియా ఆగస్టు 5 కామేపల్లి:**

మండలంలో ప్రాథమిక హాస్పటల్ లో ఆశ మీటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ రామారావు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ ప్రజలకు అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఆశా కార్యకర్తల సమావేశంలో నాన్ కమ్యూనికబుల్ డిసీస్ అనగా హైపర్ టెన్షన్ , డయాబెటిక్ ( షుగర్) , క్యాన్సర్ మీద పూర్తిగా అవగాహన కల్పించినాడు సమాజంలో యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి తమ విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. సమాజంలో ఇటువంటి కార్యక్రమాలు మీద అవగాహన కల్పించాలని సూచన చేసినారు.ఏఎన్ఎం లకు ,ఆశా కార్యకర్తలకు ఈ సీజన్లో వచ్చే వ్యాధుల మీద అవగాహన కల్పించి ప్రతిరోజు సర్వే చేయడం వలన డెంగు, మలేరియా మరియు చికెన్ చికెన్ గున్యా వ్యాధులను అరికట్టవచ్చునని తెలియజేసినాడు . ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిరీష , జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ దుర్గా , కే వెంకటేశ్వర్లు హెచ్ ఈ ఓ, జె శ్రీనివాసరావు, రాధాకృష్ణ, నరేంద్రనాయక్ లక్ష్మి సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్పిస్ హెల్త్ అసిస్టెంట్స్ మేల్ అండ్ ఫిమేల్ మరియు ఆశాలు పాల్గొన్నారు.





## వృద్ధాశ్రమానికి బియ్యం, వంట పాత్రలు వితరణ

**టి మీడియా, ఆగస్టు 5,పినపాక ప్రతినిధి:**
మణుగూరు లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ లయన్ పిల్లారి శెట్టి హరిబాబు, భానుమతి ల మనవరాలు జీవిత శ్రీ రెండవ జన్మదినం పురస్కరించుకొని మంగళవారం అశ్వాపురం మండల పరిధిలోని ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమానికి వంట గిన్నెలు, క్వింటా బియ్యం వితరణగా అందజేశారు. వృద్ధులకు మధ్యాహ్నం సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లయన్స్ ప్రెసిడెంట్ డాక్టర్ మీరా హుస్సేన్ మాట్లాడుతూ, జీవిత శ్రీ పుట్టినరోజు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, మానవత్వంతో ఆసరాలేని వృద్ధుల మధ్య జరుపుకోవడం పలువురికి ఆదర్శనీయం అన్నారు. జీవితంలో ఎప్పటికీ మిగిలే ఆత్మసంతృప్తి కేవలం ఆపన్నులను ఆదుకోవడంలోనే ఉంటుందన్నారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కాసెస్ అయిన హంగర్ రిలీఫ్ కింద అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం వృద్ధులతో ఆత్మీయ పలకరింపులో భాగంగా మాటామంతి నిర్వహించారు.ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షెహనాజ్ బేగం మహరాజ్ దంపతులు పిల్లారి శెట్టి హరిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు బేతంచెట్టి నాగేశ్వరావు, చింతపల్లి రాంబాబు, డాక్టర్ సమ్మయ్య ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.



## పారిశుధ్యం పట్లనిర్లక్ష్యం చేయవద్దు

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**యం పి డి ఓ. జి. రవీందర్**

**టీ మీడియా ఆగస్టు 5 కామేపల్లి**
:మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని.కామేపల్లి ఎంపీడీఓ జి రవీందర్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన గోవింద్రాల లో ప్రత్యేక పారిశుధ్య పనులను అయన పరిశీలించారు. సీజనల్ లో వచ్చే వ్యాధులను దరిచేరనీయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రజలను చైతన్యం చేసేందుకు పంచాయతీ సెక్రటరీలు పారిశుధ్య పనులను గ్రామాలో యుద్ధ ప్రాతిపధికన చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఇళ్ల ముందు చెత్త చెదారం వేయవద్దని అన్నారు.రహదారుల పై పశువులను కట్టేయటం వలన అనేక అనర్థాలు వస్తున్నాయని అన్నారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యత గా తీసుకోవాలని అన్నారు. మండలంలో పారిశుద్ధ్యం కోసం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో. పంచాయతీ సెక్రటరీలు వినయ్. డి. వసంత.ఆర్. నరసింహపాల్గొన్నారు.

## నూతన రేషన్ కార్డుల పంపిణీ

**-పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

**టి మీడియా, ఆగస్టు 5దుమ్ముగూడెం:**
దుమ్ముగూడెం మండల ఎమ్మార్వో ఆఫీస్ నందు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. దుమ్ముగూడెం మండలంలో నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన అర్హులకు ఎమ్మార్వో అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, ఎంపీడీవో వివేక్ రావు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామీణ వైద్యులపై దాడులు ఆపాలి

**- బోర్డుద్వారా సర్టిపికెట్ శిక్షణ ఇవ్వాలి**

**-సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు**

**టీ మీడియా, ఆగస్టు 05, సింగరేణి(కారేపల్లి) :**
పల్లెలో ప్రథమ చికిత్స అందిస్తూ ప్రజల మన్నలను పొందుతున్న గ్రామీణ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ (టీజీఎంసీ) దాడులు చేయటం ఆపాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం కారేపల్లిలో గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీజీఎంసీ అనుచితదాడులతో గ్రామీణ వైద్యులను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. 2004లో వైస్ రాజశేఖర్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యులకు పారామెడికల్ బోర్డు ద్వారా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందించే కార్యక్రమం చేపట్టిందన్నారు. దీనికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 65వేల మంది ధరఖాస్తులు చేసుకున్నారని దానిలో 55 వేల మంది అర్హులుగా తేల్చారన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణంతో దానికి నిధులు కేటాయింపు లేక ఆ ప్రక్రియ నిలిచిపోయిందన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రక్రియను కొనసాగిస్తుందని ఆశించామన్నారు. టీజీఎంసీ గ్రామీణ వైద్యులపై దాడి చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవటం విచారకరమన్నారు. క్వాలీఫైడ్ వైద్యులు పల్లెలో వైద్య సేవలు అందించటానికి ముందుకు రాక పోవటంతోనే ప్రజలు గ్రామీణ వైద్యులపై ఆధారపడుతున్నారన్నారు. గ్రామీణ వైద్యులను గ్రామీణులే రక్షించుకుంటారన్నారు. గ్రామీణ వైద్యులు బతుకుదెరువు కోసం పోరాటాలు చేయాల్సి న పరిస్థితిని టీజీఎంసీ తీసుకవస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పంధించి గ్రామీణ వైద్యుల సేవలకు చట్టబద్దత తీసుకరావాలని కోరారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 7న సీజనల్ వ్యాధులపై



అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. దీనిద్వారా గ్రామీణ వైద్యులకు అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. దీనికి అన్ని పార్టీల నాయకులకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామీణ వైద్య సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారపు వెంకటాచారి, కార్యదర్శి జీ. వెంకట్రామయ్య, మండల నాయకులు వీరయ్యచౌదరి, రఘు, బి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సజీవదహనం



**టి మీడియా, ఆగస్టు 5,గుండాల:**
విద్యుదాఘాతంతో రైతు సజీవ దహనం అయిన సంఘటన గుండాల మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని వెన్నెలబైలు గ్రామానికి చెందిన రాజు తన మొక్కజొన్న చేను చూసేందుకు ఉదయాన్నే ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో 11 కె.వి విద్యుత్ లైన్ తెగిపడి ఉండడాన్ని గమనించకుండా వెళ్లడంతో, ద్విచక్ర వాహనానికి విద్యుత్ వైర్ తగిలి మంటలు వ్యాపించి బండితో సహా రైతు సజీవ దహనం అయ్యాడు.

## సబ్ కలెక్టర్ కు శుభాకాంక్షలు

**-మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు**



**టి మీడియా, ఆగస్టు 5, భద్రాచలం:**
భద్రాచలం సబ్ కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మ్రీణాల్ శ్రేష్టని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఎం సీనియర్ నాయకులు భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మిడియం బాబురావు వెంట పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి,జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆసుత్రుల్లో నకిలీ దందా

రాష్ట్రవ్యాప్తంగా 28 హాస్పిటల్స్‌కు చెందిన 500 దరఖాస్తులపై అనుమానాలు నెలకొన్నాయి. వీటిలో 10 హాస్పిటల్స్ ఖమ్మం నగరానికి చెందినవే కావడం చర్చనీయాంశంగా మారింది. సంబంధిత హాస్పిటల్స్‌పై సిఐడి అధికారులు కేసులు నమోదు చేశారు. ఖమ్మంలోని శ్రీకర మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రి, డాక్టర్ జేఆర్ ప్రసాద్ హాస్పిటల్, శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, శ్రీ సాయి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్, వైష్ణవి హాస్పిటల్, సుజాత హాస్పిటల్, న్యూ అమృత హాస్పిటల్, ఆరెంజ్, మేఘశ్రీ హాస్పిటల్స్ ఉన్నాయి.

**కొరవడిన పర్యవేక్షణ**

భద్రాద్రి జిల్లా నుంచి సీఎంఆర్ఎఫ్‌కు వచ్చిన దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని ఆరు నెలల క్రితం డీఎంహెచ్ఓకి జాబితా పంపించారు. సదరు రోగులకు శస్త్ర చికిత్సలు జరిగాయా, బిల్లులు సక్రమంగా ఉన్నాయా, చికిత్సకు ముందే ఆర్జీ పెట్టారా అనే కోణాల్లో డీఎంహెచ్?ఓ పరిశీలించి నివేదిక ఇచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగే శస్త్ర చికిత్సలకు సంబంధించి రోగి పేరు, సర్జన్, మత్తు మందు డాక్టర్ ఇలా అన్ని వివరాలను లేబర్ రూం రిజిస్టర్?లో పొందుపరుస్తున్నారు. ఈ వివరాలు జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు చేరుతాయి

**తనిఖీ చేస్తేనే అడ్డుకట్ట**

కాగా ప్రైవేటు ఆసుపత్రుల్లో చేసే చికిత్సల గురించి అధికారులకు తెలియటం లేదు. 'ప్రైవేటు'లో ఏఏ శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి, వైద్యుల వివరాలు తెలిపే రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించటం లేదని తనిఖీల్లో వెల్లడవుతుండటంతో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటున్నారు. సీఎంఆర్ఎఫ్‌కు వెళ్లే ప్రతి దరఖాస్తును తొలత జిల్లా వైద్యాధికారులు తనిఖీ చేస్తే అక్రమాలకు అడ్డుకట్ట పడుతుంది. కొవిడ్ తరువాత ఖమ్మం జిల్లాలో సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించి అక్రమాలు జరిగాయని ఆరోపణలు రావటంతో సుమారు 12 ఆసుపత్రులను నిషేధిత జాబితాలో చేర్చారు. కొన్నింటికి కొద్దిరోజుల పాటు అనుమతులు రద్దుచేశారు.



## మంత్రి చేతుల మీదుగా ప్రెస్ క్లబ్ ప్రారంభం

**టీ మీడియా .ఆగస్టు 5 .పాలేరు ప్రతినిధి:**
తిరుమలాయపాలెం మండలం లో గత 30 సంవత్సరాల నుండి ప్రెస్ క్లబ్ లేక మండల ప్రజలు , ఎవరికి ఏ సమస్య వచ్చినా ఎవర్ని సంప్రదించాలి అనేది తెలియక సతమతమవుతున్న ప్రజలకు, తిరుమలాయపాలెం మండలంలోని జియో షోరూం పైన నూతన ప్రెస్ క్లబ్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కొబ్బరి కాయకొట్టగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డ రిబ్బన్ కట్ చేసి నూతన ప్రెస్ క్లబ్ 109/2025 రిజిస్ట్రేషన్ గల ప్రెస్ క్లబ్ ను ఓపెన్ చేయడం జరిగింది, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బోడపట్ల సతీష్ గౌడ్ ఆంధ్రప్రభ ప్రధాన కార్యదర్శి నవిలె. బాబు.డి ఎన్ బి గౌరవ అధ్యక్షులు కొత్త వెంకన్న క్యూ న్యూస్ ఉపాధ్యక్షులు పోలెపొంగు వెంకన్న నవభారత్ కోశాధికారి గొర్రెపాటి శ్రీశైలం ఆర్ టి విప్రెస్ క్లబ్ నెంబర్ కొండ్రు రమేష్, పోలేపొంగు వెంకటేశ్వర్లు టి మీడియా ఉమేష్, గంధసిరి సతీష్, ఈ కార్యక్రమంలో పాల్గొనగా , ఈ కార్యక్రమానికి అధికారులు ఎమ్మార్వో లూథర్ విల్సన్ , డి టి . గుర్రం సుధీర్, ఎంపీడీవో సిలార్ సాహెబ్ , ఎస్సై కూచిపూడి జగదీష్, ఎంఈఓ శ్రీనివాసరావు, ఏపిఎం కలకోటి సంపత్ కుమార్ , సీసీ బండ్ల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి, పాలేరు ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీలు మంగీలాల్ నాయక్, కొప్పుల అశోక్, మండల అధ్యక్షులు బెల్లం శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, ఓరా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ అంబేద్కర్, డీలర్ సయ్యద్ మదార్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, బీఎస్పీ పార్టీ పాలేరు నియోజకవర్గం అధ్యక్షులు ఎన్నబోయిన రమేష్,, కొమ్ము పూలే,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నం రాజశేఖర్,. పోట్ల కిరణ్, షేక్ కరీం, సుమన్ రెడ్డి, గోల్ తండా మాజీ సర్పంచ్ అనిల్ , అక్రమ్, బిఆర్ఎస్ పార్టీ గంట కృష్ణ, గుగ్గిళ్ళ అశోకు, గుగులోత్ . సురేష్,, సైపు ఉద్దీన్, పాల్గొన్నారు.

## సాధారణ ప్రసవాలు జరిగేలా చర్యలు

తీసుకుంటున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండాలని, ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులు శుభ్రంగా ఉండేలా చూడాలని, పరిసరాల పరిశుభ్రత పాటించాలని కలెక్టర్ తెలిపారు.ఆరోగ్య కేంద్రంలోని చుట్టుపక్కల ఖాళీ ప్రదేశం, ఆవరణంలో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ప్రభుత్వ దవాఖానకు వచ్చే ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. .కలెక్టర్ తనిఖీ సందర్భంగా వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యధికారులు, సిబ్బంది ఉన్నారు.

### ఇన్స్పిరేషన్ జిల్లాగా మారాలి

ముందుకు సాగాలని, ప్రతి కార్యక్రమాన్ని లక్ష్య ప్రాతిపదికన అమలు చేయాలని సూచించారు. భవిష్యత్తులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పేరు దేశవ్యాప్తంగా ఆదర్శ అభివృద్ధి జిల్లాగా వినిపించేలా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జిల్లాలో ఆకాంక్షిత అభివృద్ధి లక్ష్యాల్లో విశేష కృషి చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని స్వర్ణలత లేనినా, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి ( రిటైర్డ్) మరియు ఉద్యోగులకు, సిబ్బందికి 133 మందికి మెడల్స్, ప్రశంసాపత్రాలు, మెమెంటోలు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. వారి సేవలను గుర్తించి మెచ్చుకోవడం ద్వారా మరింత ఉత్సాహంతో సేవలందించేందుకు ప్రతి ఉద్యోగి ముందుకు రావాలని ఆయన ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో విద్య, వైద్య, మహిళా శిశు సంక్షేమ మరియు ప్రణాళిక శాఖ తదితరులు శాఖల ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు




# ఎంతటి పోరాటానికైనా సిద్ధం

**-చర్చలు ఫలించకుంటే నిర్వాదిక సమ్మె**
**-యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు**
**కే ఈశ్వర్ రావు**

**భద్రాచలం:**తెలంగాణ విద్యుత్ సంస్థలలో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహిస్తున్న దాదాపు 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులను హరాతలను బట్టి కన్వెన్షన్ చేయాలని లేనిపక్షంలో ఆర్టిజన్ కార్మికుల పక్షాన సమరశీల పోరాటాలకు కార్మికుల సిద్ధంగా ఉండాలని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే ఈశ్వర్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని గుప్త కనెక్షన్ ఫంక్షన్ హాల్ లో శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశంలో ఈశ్వర్ రావు పాల్గొని మాట్లాడారు. సంస్థలో రోజురోజుకీ వినియోగదారుల సంఖ్య పెరుగుతుందని పెరుగుతున్న సర్వీసులకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్య మాత్రం పెరగడం లేదని అన్నారు. ఈ ప్రభావంతో ఆర్టిజన్ కార్మికులతో పాటు శాశ్వత ఉద్యోగస్తులపై కూడా పని భారం విపరీతంగా పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సంస్థలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న సుమారు 20వేల మంది ఆర్టిజన్ కార్మికులను కన్వర్షన్ చేయాలని గత పది నెలలుగా ఉద్యమాలు చేస్తున్న యాజమాన్యం గాని రాష్ట్ర ప్రభుత్వం గానీ స్పందించకపోవడం దుర్మార్గమని విమర్శించారు. ఆర్టిజెన్స్ లను కన్వెన్షన్ చేయడం వల్ల ఇటు ప్రభుత్వంపై గాని సంస్థపై గాని అదనపు ఆర్థిక భారం పడదని తెలిసినా కావాలనే కక్షపూరితంగా వ్యవహరించి వారిని కన్వర్షన్ చేయకుండా మీనమేషాలు లెక్కబెడుతున్నారని ఆరోపించారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలపై ఈ నెల 11వ తేదీన యాజమాన్యంతో జేఏసీ జరిపే చర్చలు సఫలం కానిపక్షంలో ఏ క్షణమైనా నిర్వాదిక సమ్మెకు కార్మికులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. 1998లో విలేజ్ వర్కర్లను రెగ్యులర్ చేయడంతో పాటు 2007లో విలేజ్ వర్కర్లను పర్మిట్ చేపించిన ఘనత సిఐటికే దక్కుతుందని గతంలో ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు అనేక విజయాలు సాధించామని నిరంతరం కార్మికుల పక్షాన నిలిచేది ఒక సిఐటి మాత్రమేనని తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బొల్లి వెంకటరావు తెలిపారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు కొలగని రమేష్ కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు వెంకన్న కార్యదర్శి పులి గణేష్ భద్రాచలం డివిజన్ కార్యదర్శి పి శ్రీనివాస్ జి సీతారాములు కే రాఘవేంద్రరావు లీలావతి తో పాటు పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




## వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

**• వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్**
**టీ మీడియా ,ఆగష్టు 5, పెనుబల్లి**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం విఎం బంజర గ్రామం చలమాల సూర్యనారాయణ భవనంలో మంగళవారం తన్నీరు కృష్ణార్జున్‌రావు అధ్యక్షతన జరిగింది. ఈ సభలో వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల ఆధారంగా కనీస వేతన జీవో సవరించి అమలు చేయాలన్నారు. రెండు సంవత్సరాలకు బదులు ఐదు సంవత్సరాలకు మార్పు చేయడం జరిగింది, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ ఈ 12 సంవత్సరాల కాలంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాల జీవో సవరించే అమలు చేయలేదన్నారు. ప్రస్తుత ధరలకు అనుగుణంగా వేతన చట్టాన్ని సవరించి వ్యవసాయ కార్మికులకు రోజు కూలి రూ. 600లు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. సంఘం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పోరాటాలు చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగాయి అన్నారు. వీటిని కొనలేని పరిస్థితిలో పేదలు జీవిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల రోజు వేతనం పెరగడం లేదన్నారు. పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సాగులో ఉన్న పోడు హక్కుదారులకు హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విటల్, గాయం తిరుపతిరావు, చిమటా విశ్వనాథం, కువారపు లక్ష్మణరావు, మన్నేపల్లి రామారావు, పులి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన సర్పం పట్టివేత

**టి మీడియా, ఆగస్టు 5,పినపాక ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సింగరేణి బంగ్లోస్ క్వార్టర్స్ లో అరుదైన సర్పం కనిపించింది. సోమవారం రాత్రి 11 గంటలకు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి పాము కనిపించగానే ప్రాణధార ట్రస్ట్ స్నేక్ రెస్క్యూ సభ్యుడు ముజఫర్‌కు సమాచారం అందించారు. వెంటనే అతడు వెళ్లి పామును పట్టుకున్నాడు. గతంలో ఎన్నడూ చూడని పాము కావడంతో ఫొటో తీసి ప్రాణదార ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, స్నేక్ రెస్క్యూ స్పెషలిస్ట్ సంతోశ్‌కు తెలిపాడు. గమనించిన సంతోశ్ అది విషపూరితమైన కట్లపాము జాతికి చెందిన బాండెడ్ క్రైట్ స్నేక్ అని తెలిపారు.హిమోటాక్సిన్ విషం కలిగినదని, ఈ సర్పం గుండ్రంగా కాకుండా మూడు పలకలుగా ఉండి సమాన వెడల్పు గల పసుపు, నలుపు చారలతో ఆకర్షణీయంగా ఉంటుందన్నారు. ములుగు, ఏటూరునాగారం ప్రాంతాల్లో ఉంటుందని, రాత్రిళ్లు మాత్రమే సంచరిస్తుందని తెలిపారు. గతంలో ఏటూరు నాగారం పోలీస్ స్టేషన్ ఆవరణలోకి రెండు సార్లు వచ్చినట్లు పోలీస్ సిబ్బంది తెలిపారన్నారు. అయితే భద్రాద్రి



కొత్తగూడెం జిల్లాలో ఈ అరుదైన సర్పం కనిపించడం ఇదే తొలిసారి అని సంతోశ్ వెల్లడించారు.

## ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం పోరాటాలు చేయాలి

**టీ మీడియా ,ఆగష్టు 5, బోనకల్**

ఉపాధి హామీ పథకం రక్షణ కోసం పోరాటాలు చేయవలసిన అవసరం ఏర్పడిందని వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి బంధం శ్రీనివాసరావు అన్నారు. మండల పరిధిలోని ముష్టికుంట గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ మహాసభ బొడ్డుపల్లి వెంకట రావమ్మ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ మహాసభలో బంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఎంతో ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం లేకపోతే వ్యవసాయ కార్మికులకు వేసవి కాలంలో ఎంతో నష్టం కలిగిస్తుంది అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయటం ద్వారా బిజెపి ప్రభుత్వం తన నిజ స్వరూపాన్ని బయటపెడుతుందని విమర్శించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా బోళ్ళ వెంకట నరసమ్మ, దూబ భద్రాచలంతో పాటు మరో ఏడుగురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో బొడ్డుపల్లి వెంకట రావమ్మ, షేక్ మీరాభి, చందు రేణుక, కొమ్మినేని సీతారాములు, కొమ్మినేని విజయ, కొమ్మినేని పురుషోత్తం, దొప్ప వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

.

# వర్గ పోరాటాలు నిర్మించడమే బోడేపుడికి ఘనమైన నివాళి

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు**
**టీ మీడియా ,ఆగష్టు 5, కొత్తగూడెం**

దోపిడీకి వ్యతిరేకంగా వర్గ రహిత సమాజం కోసం, పోరాటాల నిర్మించడమే బోడిపుడికి ఇచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్థానిక మంచి కంటి భవన్‌లో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, మధిర మాజీ ఎమ్మెల్యే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఎం రాష్ట్ర నాయకులు బోడిపూడి వెంకటేశ్వరరావు వర్ధంతి కార్యక్రమం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగింది. ముందుగా బోడిపూడి చిత్ర పటానికి పూలమాలవేసి మచ్చా వెంకటేశ్వర్లు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో పుట్టి చిరు ప్రాయంలోనే పాలేరుగా జీవితం ప్రారంభించి, బడిపంతులుగా జీవితం కొనసాగించారన్నారు. కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ప్రభావంతో ఎర్రజెండా చేత పట్టి కడవరకు ప్రజల గొంతుకై చట్ట సభలో, ప్రజా పోరాటాలలో నిలిచాడని అన్నారు. ఉత్తర ప్రత్యుత్తరాలు చేరవేసే కొరియర్ బాధ్యత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సమయంలో నిర్వహించారనీ గుర్తుచేశారు. సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు, శాసనసభ సీపీఐ(ఎం) పక్ష నేతగా బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించారని, ఎన్నికలలో మూడు పర్యాయాలు ఓడినా, మూడు పర్యాయాలు వరుసగా గెలిచిన కుంగుబాటు, పొంగుబాటు లేని నికార్సయిన ఎర్రజెండా బిడ్డ కామ్రేడ్ బోడేపూడి అని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్, నాయకులు వె.వెంకటేశ్వరరావు, అభిమన్యు సలీం విజయ మోహన్ సింగ్, రసూల్, బి.సతీష్ పాల్గొన్నారు.

## కరాటే ఫైటింగ్ పోటీలలో వాణి వివేకానంద విద్యార్థులకు బహుమతులు

**టీ మీడియా ,ఆగష్టు 5, వైరా టౌన్**

ఖమ్మంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే, ఫైటింగ్ పోటీలలో వైరా వాణి వివేకానంద విద్యాలయం విద్యార్థులు బంగారు, వెండి పతకాలు, నగదు బహుమతులు గెలుచుకున్నారు. వాణి వివేకానంద విద్యార్థులు జి.కోమలి (4వ తరగతి), బి.మనస్వీ, (3వ తరగతి), జి. దుర్గా దీక్షిత (2వ తరగతి) ఈ బహుమతులు గెలుచుకున్నారు. భానోత్. మనస్వి ఫైటింగ్ విభాగంలో మొదటి బహుమతి గోల్డ్ మెడల్, మరియు కరాటే విభాగంలో రెండవ బహుమతి వెండి మెడల్‌ను గెలుచుకున్నట్లు ప్రిన్సిపాల్ చుండూరు వాణి తెలిపారు. జి.మనస్వి ఫైటింగ్ విభాగం లో ఫస్ట్ ప్రైజ్ గోల్డ్ మెడల్ ను , కరాటే విభాగం లో సెకండ్ ప్రైజ్ వెండి మెడల్ ను గెలుచుకున్నట్లు, మరొక విద్యార్థి ని జి.దుర్గా దీక్షిత కరాటే విభాగంలో మూడవ బహుమతి, కాంస్య పతకం గెల్చుకున్నట్లు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ చుండూరు కోటేశ్వరరావు, పాఠశాల ప్రిన్సిపల్ వాణి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు.